# ఐ
# డోంట్రో

పెళ్ళాం చచ్చిపోతే.

అసలు చావగానే ఆడదాని చాప్టర్ క్లోజ్। మహా అయితే ఒక ఎన్లార్జిమెంటు తీయించి దానికో చేమ్కీ పూలదండవేసి. మెయిన్‌గేటు గుమ్మంమీద వేలాడకడ్తారు. ఇంట్లోకి రాగానే రెండో పెళ్ళి పెళ్ళాం ఆ బొమ్మనుచూసి జడుసుకుని చావడానికి.

పెళ్ళాం పోగానే. మంచాలు ఎండలో పడేసి నవారు చాకల్దాని

కేస్తారు. పరుపులు చింపేసి. దూదిఏకించి మళ్లీ క్రొత్తదిప్పా. క్రొత్త పరుపులూ కుట్టించుకుంటారు.

దాని నగలేవన్నావుంటే- పిల్లలుంటే బ్యాంకులలో వేస్తారు. ఆడ పిల్లలుంటే వాళ్ళకోసం అట్టేపెడతారు. లేకపోతే- చెరిపించి క్రొత్త పెళ్ళానికి కొంగ్రొత్త నగలు చేయిస్తారు.

దానిచీరలు నలుగురూ కట్టుకుని చింపిపోగులెడతారు.

ఒకప్పుడు కొంగు కొంగు ముడివేసుకుని గడప దగ్గర పేర్లుచెప్పి తలవంచుకొని ముసిముసి నవ్వులు నవ్వుతూ ఇంట్లోకి వచ్చిన దీపం లాంటి పడుచుపిల్ల- గుటుక్కు- మనగానే స్మృతిపథంలోంచి క్రమ క్రమంగా తుడిచి పెట్టుకుపోతుంది.

ప్రేమ అనేదిలేదు అది సర్వాబద్ధమని ప్రతి మగవాడూ ఎప్పుడో ఒకప్పుడు ఋజువుచేస్తాడు. చచ్చిపోయిన పెళ్ళాన్ని తలచుకుంటూ జీవితాంతం ఏడుస్తూ కూర్చోడు ఏమొగాడూ. కాని షాజహాన్ అలా ఏడ్చాడు.

ఆ రసికసామ్రాట్టు దుఃఖం మంచువలె తెల్లనై ఘనీభవించిన చోటు- అశ్రువుల ప్రతిబింబం

తాజ్ మహల్

కాలం చెక్కిలిపై పడిన కన్నీటిచుక్క- అన్నాడు టాగూర్ —

అంతే అన్నాడు కానీ- ప్రతి పెళ్ళయిన ఆడపడుచు హృదయం లోనూ ఒక తాజ్మహల్-

తాజ్మహల్ కోటిదీప్తులతో ప్రకాశిస్తూ వుంటుంది.

అయితే ఆ మందిర కవాటాల్ను తెరిపించే "కీ" ఈ కట్నాలూ ఆడపడుచు లాంఛనాలు వగైరాలు స్వీకరించి తాళికట్టిన పెద్దల చాటు మొగుళ్ళకు లభించదు.

ఆ ప్రేమ పొందినవాడు ధన్యుడు

నా కనిపిస్తుంది- ఆ అమృతపు జల్లులో తడిసినవారి కోసమే కవులు పాటలల్లారు- గాయకులు పాడారు. సుందరీమణులు నాట్యమాడారు.

"ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధమ్ములో- నిదురించు జహాపనా-" ఈపాట నా కెంతోయిష్టం! రామారావుగారు ఎంతబాగా పాడారు!

ఆ రోజు మొదటిసారి తాజ్‌మహల్‌ను చూడగానే ఈ పాటే ఈ గొంతుకే నా మనస్సులో మార్మ్రోగింది.

వెంటనే మరో గేయంకూడా స్ఫురించింది.

"మామిడిచెట్టును అల్లుకున్నదీ
మాధవీ లతొకటి
ఏమా రెండిటి ప్రేమ సంపదా
ఇంతింతన లేమూ-"

భార్యా వియోగంవలనఅంతటి లోకాతీతమైన దుఃఖం కలగబట్టే అది తాజ్‌మహల్ రూపంలో గడ్డకట్టింది.

లోకంలో యింతకంటె భార్యా వియోగదుఃఖాన్ని అనుభవించిన వారులేరా?- వుంటే వుండొచ్చు!

ఒక అపురూప సౌందర్యరాశికి అసాధారణమైన స్మృతి చిహ్నం!

కాని అక్కడకు వచ్చినవాళ్ళు కూడా ఆశోక విహ్వలతను, ఆ బాధను ఆ వియోగ మాధుర్యాన్ని గుర్తించినట్లు కనుపించరు.

జోళ్ళు ఎవర్లైనా ఎత్తుకుపోతారేమోనని భయపడేవాళ్ళు-

పిల్లల్ని ఒంటికి కూచోబెట్టేవాళ్లూ టిఫెన్లుతిని పొట్లాలూ ఆకులూ ఆ ఆవరణలో పడేసి గలీజు చేసేవాళ్ళూ అక్కడ కూర్చుని ఫోటోలు తీయించుకునేవాళ్ళూ వీళ్ళే ఎక్కువమంది కనిపించారు.

ఆ తాజ్‌మహలు ఆవరణంలో చాటుగా తీసికెళ్ళి ఒక పంజాబీ అమ్మాయిని ఒక అబ్బాయి ముద్దుపెట్టుకున్నాడు మీనార్ చాటున. అది చూచి నేను నవ్వుకున్నాను.

ఆ తాజ్‌మహల్ లోపల ఆబోడి గోడలు తెల్లగా ఒరిగిపోయిన ఒంటెల్లా- ఆ క్రిందనుంచి నడుస్తూంటే చెడ్డ నిరాశ కమ్ముకొచ్చింది. గుండె గుబగుబలాడేనూ- ఎండి గుటకడదాయేనూ అనిపించింది.

చాలా దూరంగా వెళ్ళి ఓ చెట్టు క్రింద నిలబడి తనివితీరా చూశాను

"మనసున మల్లెలమాల లూగెనే

తలపున వెన్నెల డోలలూగెనే"

షాజహానుకి తన భార్యపైగల అనురక్తి గొప్పదే కావచ్చు:

అంత మాత్రాన యింత బిల్డింగు కట్టించేస్తాడా- అద్దెకొంపలలో జీవనయాత్ర సాగించే అధమాధములు ఎంత పెళ్ళాన్ని ప్రేమించినా-ఏం కట్టిస్తారు?

నేను చచ్చిపోతే-

ఎన్లార్జిమెంటు తీయించి దానికో చెమ్కీదండ రెండురూపాయలన రది వేసి అద్దెకొంప గుమ్మంమీద వ్రేలాడతీస్తారు.

నా కేడుపొచ్చేసింది.

ఎర్రగా కళ్ళు వాచిపోయేలా ఏడ్చేశాను.

ఏవండీ. యిలా తాజ్‌మహల్ కట్టలేని వాళ్ళంతా పెళ్ళాల్ని ప్రేమించని వాళ్ళేనా —

డోంటాక్‌రాట్. అని మావారన్నారూ ....

ఏటా పెళ్ళాం చచ్చిపోయిన రోజున గారెలూ. అరిసెలూ పరవాన్నమూ ఒండుకు తినడంలేదా?

అదిమాత్రం స్మృతంజలి కాదా ఏవిటి అని. అప్పుడు ఏవండీ ఒక వేళ నేనే ముందుపోతే....అన్నాను.

చెంప ఛెళ్ళుమనేలా వాయించారు

అదేమిటండీ యిక్కడ అందరూ వెన్నెల రాత్రులువచ్చి పెళ్లాలతో సరదాగా వుంటారు- మీరు తాజ్‌మహల్ వద్ద పెళ్ళానికి చెంప కాయ కొడ్తారూ అని గింజుకున్నా.

అదీకాదే- ఇడియట్.

బుష్ షర్ట్ బొత్తాములు కుట్టాలి!

జోళ్లు పాలిష్ చేయాలి!

బియ్యపుపిండి మోరుం పట్టించాలన్నావు!

ఇంటికెళ్లాక బొబ్బట్లు- పులిహోర చేస్తానన్నావు?

సైలరుదగ్గర ఏ పేం బట్టలుండిపోయాయో....

చాకలి పద్దు చూడదూ —

దుప్పట్లు దిండుగలేబులు ఉతకాలన్నావ్.

పనిమనిషికి అడ్వాన్సిచ్చావ్ —

ఇవన్నీ ఎవరు —

నీ తాతవచ్చి చేస్తాడనుకున్నావా.

పదపద అంటూ చేయిపుచ్చుకులాగారు.

అలా లాక్కండీ-

పాలరాతి గచ్చుమీద పడిపోగల్ను-

అలా తోస్తారేమిటి-

మంచి మర్యాదా లేకుండా....

తాజ్‌మహలు కొచ్చాంకదా!

కాసేపు జంటిల్మన్‌లా వుండలేరూ?

అంతలో ఏమొచ్చిందో-

అన్నీ అపస్వరాలొలికిస్తూ

ఈ విశాల ప్రశాంత

ఏకాంత సౌధమ్ములో

సిదురించు జహాపనా-

అని వెక్కిరిస్తూ పాడారు.

నాకు వెర్రికోపం వచ్చేసింది. వెనకనుంచి వెళ్ళి చిన్నతోపు తోశాను. తాజ్‌మహల్ గచ్చు మీద పాట ఆపి పడబోయి తమాయించుకుని "ఏం ఒళ్లు పొగరెక్కుతోందా?" అని సకిలించారు ధన్యోస్మి- మీరు పాట ఆపారు. అంతేచాలు!" అని నమస్కారం చేశాను.

దాసరి తప్పులు దండంతో సరి

దూరంగా నల్లటి ఇసుకమధ్య యమునా నదీ ప్రవాహంలో పెద్ద

పెద్ద తాబేళ్ళను చూస్తూ అవలి గట్టున మరో తాజ్‌మహల్ షాజహాన్ ఎందుకు కట్టలేదా అని అనుకుంటూ అలా అలా నిలబడిపోయాను.

మరో తాజ్‌మహల్

మరో ఊర్వశి

మరో నాయుడుగారు

మరో సైగాల్

మరో కృష్ణశాస్త్రి. ఇవి సంభవమా?

ఐదోంటోన్....